


# నవభూమి వరంగల్

అనుబంధం

28 మార్చి ,2025 శుక్రవారం పేజిలు:6

www.epaper.navabhoomi.in


### ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఎం

# జిల్లా నాయకుల ధర్నా

◆ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న



**పాలకుర్తి నవభూమి మార్చి 27** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని స్థానిక తాసిల్దార్ ఆఫీస్ ముందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ధర్నా చేసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ కు బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఎం నాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా 16 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వకపోవడం,కొత్త పెన్షన్లు,ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం వల్ల ఒకే కుటుంబంలో ముగ్గురు కాపురాలు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతులకు రుణమాఫీ పూర్తిగా కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,స్థానిక సమస్యలైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ,వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బంది ఏర్పడిందని,రైతుల వరి పొలాలు ఎండిపోయాయని ఎండిన పంట పొలాలకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలన్నారు.పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి, నాయకులు నక్క రమేష్, వేల్పుల కొమురయ్య, సోమ నరసయ్య, ఒగ్గుల కొమురయ్య, ఎల్లయ్య, చెరి పెల్లి కొమురయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### రఘుపల్లిలో ఘనంగా

# మినీ మేడారం జాతర







### పునరుత్పాదకశక్తి వనరులవినియోగంతో పచ్చనిభవిష్యత్తుకు

# మార్గం సుగమం

◆ మైక్రో గ్రిడ్ సౌర ప్రాజెక్టు ప్రారంభం ◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్27** జనగామ మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మైక్రో గ్రిడ్ సౌర ప్రాజెక్టు కార్యక్రమ%శీ%లో జిల్లా కలెక్టర్ ముఖ్యాతిథులుగా పాల్గొని ప్రారంభించారు అంతకుముందు కలెక్టర్ను పాఠశాల విద్యార్థులు స్వాగత నృత్యాలతో ఘనంగా ఆహ్వానించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సహకారంతో సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ చేయూతతో రూ. కోటి అరవై లక్షలతో ఈ గ్రామంలో 100 ఇళ్లకు సౌర ప్యానెల్ లు, అలాగే 100 సౌర వీధి దీపాలు, పాఠశాలలో కూడా పది సౌర ప్యానెల్ లను అమర్చారని తెలిపారు. గత యేడు కూడా నర్మేట మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో ఈప్రాజెక్టును ప్రారంభించారని, రెండో ప్రాజెక్టు కింద ఇక్కడ నెలకొల్పారన్నారు. ఇదే విధంగా మరిన్ని గ్రామాలను దత్తత తీసుకొని, సౌర ప్రాజెక్టును చేపడుతూ, ఈకార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని కోరారు. అలాగే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.పీఎం సూర్య ఘర్ పథకం కింద గృహాలకు కనెక్షన్ తీసుకోవచ్చుని, బ్యాంకు రుణ సదుపాయం ఉందన్నారు రాయితీ కూడా వీటికి లభిస్తుందని, అలాగే గ్రామాల్లో, పాఠశాలలో, పొలాల వద్ద కూడా ఈ సౌర ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవచ్చుని,అన్నారు అందుకోసం ఈ పీఎం సూర్య ఘర్ వెబ్ సైట్లో రిజిస్టర్ చేసుకోవాలని, ఈపథకం పట్ల మరింత అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు.ఈప్రాజెక్టు ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో పచ్చని భవిష్యత్తుకు దోహదపడుతుందని వెల్లడించారు.అనంతరం 9వతరగతి విద్యార్థులు రూపొందించిన సౌరశక్తి ప్రాజెక్టు నమూనాను కలెక్టర్ వీక్షించి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.అంతకుముందు యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సహకారంతో సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ చేయూతతో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో డీఈఓ రమేష్, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ వీరాంజని, యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థసభ్యులు శైలేష్,సాయి,రాజు, చంద్ర శేఖర్, సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ సభ్యులు సంకేత్, కిరణ్, గ్రామ ప్రజలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి




## పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి చిరు సన్మానం



**కాటారం,మార్చి 27 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని దామెరకుంట ఎస్సి పాఠశాలలో గురువారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు వొల్లాల రాములు పదవీ విరమణ అభినందన సభ జరిగింది.ఈ సందర్భంగా పిఆర్టియు టీఎస్ కాటారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి అనపర్తి తిరుపతి మాట్లాడుతూ... ఉపాధ్యాయుడిగా రాములు చేసినటువంటి సేవలు మరువలేనివి ఆయన వ్యక్తిత్వం,తను పాటించే పద్ధతులు క్రమశిక్షణ నేటి యువ ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు అంగోతు రవీందర్,నడిపెల్లి సురేష్ రావు,ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంస్ భగవాన్ రెడ్డి,దేవు నాయక్,గణపతి నాయక్,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల ఆహ్వానం



**కాటారం,మార్చి 27 నవభూమి ప్రతినిధి:**రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు కాటారం మండలం లోని ఆసక్తి గల నిరుద్యోగ యువతి, యువకులు రాజీవ్ యువ వికాసం పథకం కొరకు 05/04/2025 తేది లోపు దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించి,ఆ దరఖాస్తు ప్రింటు ను బెనిఫిషరీ పాస్ ఫోటో,ఇతర ధ్రువ పత్రాలు జత పరిచి,ఇట్టి దరఖాస్తు లను మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని ప్రజా పాలన సేవా కేంద్రం నందు కార్యాలయ పని వేళలలో సమర్పించ గలరని కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు ఒక ప్రకటనలో తెలియజేసాడు.

## మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

**కాటారం,మార్చి 27 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజున కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు అధ్యక్షతన మండల అధికారులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు,ఉపాధి హామీ సిబ్బందితో కలిపి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో మండలంలోని గ్రామాల లో పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు.వివరాల్లోకి వెళ్ళితే గ్రామాలలో మంచి నీటి సమస్యపై చర్చ,ఉపాధి హామీ పనుల ప్రగతి, ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి,ఎల్ఆర్ఎస్ ఓపెన్ ప్లాట్స్, ఇంటి పన్నుల చెల్లింపు పై సమీక్ష,సివిల్ సప్లై కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన,రాజీవ్ యువ వికాసం పథకం అమలు పై చర్చించారు.ఈ సమావేశంలో మండల రెవిన్యూ అధికారి నాగరాజు,ప్రాజెక్ట్ డైరెక్టర్ (హౌసింగ్), ఎంపీడీవో అడ్డూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి, ఏఈ మిషన్ భగీరథ,గ్రామ పంచాయితీ కార్యదర్శులు,రెవెన్యూ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



### రఘుపల్లిలో ఘనంగా
# మినీ మేడారం జాతర

◆ మేడారం పూజారుల ఆధ్వర్యంలో గద్దెపైకి చేరుకున్న సమ్మక్క - సారలమ్మలు

**కాటారం,మార్చి 27 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని రఘుపల్లి శివారులో మైలమ్మ చెలుకలో 40 సంవత్సరాల క్రితం వెలిసిన ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం అయినా వన దేవతలు సమ్మక్క, సారలమ్మల జాతర బుధవారం రోజున వైభవంగా ప్రారంభమైంది.ప్రతి సంవత్సరం నిర్వహించే జాతరను బీజేపీ పెద్దపల్లి కాంటెస్టెడ్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొదటి రోజు మేడారం నుండి వచ్చిన పూజారులు సిధాబోయిన లక్ష్మణ్ రావు,చందా హన్మంత్ రావు,ఆలయ పూజారులు జంబుల పోచయ్య,పెరుమాండ్ల లచ్చయ్య ల ఆధ్వర్యంలో మొదటి రోజు గద్దె పైకి సారలక్క దేవతను తీసుకోని వచ్చి,ఆడపడుచులు అందరు పసుపు కుంకుమలతో కొబ్బరికాయలు కొట్టి పూజలను ప్రారంభించారు.గురువారం రోజున చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజల ఆద్వర్యం లో సమ్మక్క తల్లిని గద్దె పైకి తీసుకోని వచ్చి, జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీజేపీ ఇంచార్జి గోమాస శ్రీనివాస్,జిల్లా బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షుడు చందుపట్ల సునిల్ రెడ్డి,ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి,ఆకుల శ్రీధర్, సిరిపురం శ్రీమాన్ నారాయణ,బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్,సీనియర్ నాయకులు గంట అంకయ్య, భూత్ అధ్యక్షులు బొమ్మేల్ల లింగయ్య,నేతకాని భీమ్ సైనిక్ దళ్ అధ్యక్షులు జవ్వాజి తిరుపతి,నేతకాని సంఘం స్టేట్ యూత్ ప్రెసిడెంట్ గజ్జె రాజ్ కుమార్,నేతకానీ సంగం జిల్లా యువ నాయకులు గోమాసే విక్రమ్, బీజేపీ నాయకులు గంట బాపు, బొమ్మేళ్ల శ్రీకాంత్,





సుధాకర్ మహిళలు సమ్మక్క,గంట మోహన్, గోమాస నగేష్ గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### మైనారిటీ నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం
# పథకానికి దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 27** మైనారిటీ నిరుద్యోగ యువత స్వయం ఉపాధికై రాజీవ్ యువ వికాసం పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీ కమ్యూనిటీకి (ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు, జైనులు , పార్సీలు,క్రిస్ట్ యాన్) వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా ఆర్థిక పురోగతి పెంపోదించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన "రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించిందన్నారు.జిల్లాలో అర్హత, ఆసక్తి కల వారు ఓ బి ఏం ఏం ఎస్ ఆన్లైన్ పోర్టల్ హెచ్ టి టి పి ఎస్‌బీ//టీ జి ఓ బి ఏం ఏం ఎస్ ఎన్ ఈ డబ్ల్యూ. సీజిజి.గౌవ్.ఇన్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.అర్హతా ప్రమాణాలుగాఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.1లక్ష ,50 వేలు,పట్టణ ప్రాంతాలలో 2లక్షలు, రేషన్ కార్డు వివరాలు ఇవ్వాలని ,రేషన్ కార్డ్ లేని అభ్యర్థి మీసేవ ద్వారా జారీ చేయబడిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలన్నారు. వయో పరిమితి వ్యవసాయేతర పథకాలకు 21-55 సంవత్సరాలువ్యవసాయం,అనుబంధ రంగాలకు 21-60 సంవత్సరాలు కలిగి ఉండాలన్నారు. అవసరమైన పత్రాలు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ (లేదా) ఆదాయ ధృవీకరణ పత్రము,కుల ధృవీకరణ పత్రం రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్‌బుక్, దివ్యంగులయితే సదరం సర్టిఫికేట్ లతో ఒక పాస్ ఫోటో దరఖాస్తుకు జతచేయాలన్నారు.మొదటి సారి ఈఎస్ఎస్ని పొందుతున్న అభ్యర్థులు మహిళా అభ్యర్థులు (మొత్తం లక్ష్యంలో కనీసం 25శాతం) ముఖ్యంగా ఒంటరి, వితంతువులు,వైకల్యాలున్న వ్యక్తులు (కనీసం 5శాతం) తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబ సభ్యులు ఎస్సీ సబ్ వర్గీకరణ ఉద్యమం.స్వయం ఉపాధిలో ఇప్పటికే ఉన్న నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ అన్నారు.పూర్తి చేసిన దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసి, అవసరమైన పత్రాలతో పాటు హార్డ్ కాపీని మండల ప్రజాపాలన సేవా కేంద్రం (గ్రామీణ ప్రాంతాల్లోఎంపిడిఓ కార్యాలయం) లేదా మున్సిపల్ కమిషనర్ జోనల్ కమిషనర్ కార్యాలయం (పట్టణ ప్రాంతాలు)లో సమర్పించాలన్నారు.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో దరఖాస్తు దారులకు సహాయం చేయడానికి మండల ప్రజాపాలన సేవా కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయబడుతుందన్నారు.

లబ్ధి దారుడు ఆర్థికంగా లాభసాటిగా ఉండే విధంగా నచ్చినదేదైనా స్కీము ఎంచుకో వచ్చునని,ఈనమోదు ప్రక్రియ 17 మార్చ్ 2025 నుండి 05, ఏప్రిల్ 2025 వరకు అందుబాటులో వు%శీ%టుందన్నారు.గత (5) సంవత్సరాలుగా మైనారిటీ కార్పొరేషన్ ప్రభుత్వంచే సబ్సిడీ పొందిన వ్యక్తులు అనర్హులుగా తెలిపారు.

# నాయి బ్రాహ్మణుల పోరాటానికి మద్దతు తెలిపిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్



**భూపాలపల్లి,మార్చి 27 నవభూమి ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా నాయి బ్రాహ్మణులు కార్పొరేట్ సెలూన్ కి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి బుధవారం రోజు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మద్దతు తెలిపాడు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొత్తగా ప్రారంభించ నున్న కార్పొరేట్ సెలూన్ వ్యవస్థను రద్దు చేయాలని నాయి బ్రాహ్మణులు పోరాడుతున్న విషయం తెలుసుకొని వెంటనే ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి దగ్గరికి వెళ్లి నాయి బ్రాహ్మణ సంఘానికి మద్దతు తెలియజేశారు.అలాగే అయిలి మారుతి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు చాలా నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కాబట్టి వారి కుల వృత్తి పై ఆధారపడి జీవిస్తున్నారని,ఈ కార్పొరేట్ సెలూన్ వ్యవస్థ వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తాయి కాబట్టి వీరి పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి కార్పొరేట్ సెల్యూట్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని అయిలి మారుతి ప్రభుత్వాన్ని చేతులెత్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.లేదంటే అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నాడు

# పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతికి నివాళిగా క్యాండిల్ ర్యాలీ

### పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి క్రైస్తవులకు తీరని లోటు

### కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ అధ్యక్షుడు పాస్టర్ డేవిడ్ మార్క్

**కాటారం,మార్చి 26 నవభూమి ప్రతినిధి:**కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో లో సబ్ డివిజన్ పాస్టర్లు మరియు క్రైస్తవ విశ్వాసులు కలిసి ఇటీవల అనుమానాస్పద రీతిలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల గారికి నివాళిగా గారెపల్లి అంబేద్కర్ కూడలి వద్ద క్రొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పాస్టర్లు,క్రైస్తవులు పాల్గొన్నారు.కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ డేవిడ్ మార్క్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవులకు తీరని లోటని అన్నాడు.వారి మరణం చుట్టూ ఉన్న అనుమానాలను ప్రభుత్వం వెంటనే విచారణ చేసి దీని వెనుక ఎవరైనా సంఘ విద్రోహ శక్తులు ఎవరైనా ఉంటే వారిని కఠినంగా శిక్షించి క్రైస్తవులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశాడు.ఈ కార్యక్రమంలో డివిజన్ పాస్టర్ కమిటీ సభ్యులు పాస్టర్లు డేవిడ్ మార్క్,బన్సీలాల్, ప్రకాష్, ఐజాక్,జీవరత్నం,దానియేలు,బ్రదర్ ప్రభుదాస్,ఆయా మండలాల పాస్టర్ల కమిటీ అధ్యక్షులు, సంఘ పెద్దలు,యూత్ నాయకులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ లక్ష్యాలను

# సకాలంలో పూర్తి చేయాలి

◆ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి డీఎన్ లోకేష్ కుమార్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 27** సెర్ప్ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి డీఎన్ లోకేష్ కుమార్ అన్నారు.గురువారం, సెర్ప్ సీఈఓ డి.దివ్య దేవరాజన్తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డీఎన్ లోకేష్ కుమార్ సెర్ప్ కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాసమీక్షించారు.ఈనేపథ్యంలో సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈదృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు.ఈసందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ,. యాసంగి సీజన్ లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేసే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్యను గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు.అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటును స్వయం సహాయక సంఘాల మహిళలచే ప్రారంభించాలని కలెక్టర్లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు,ఇతర సామగ్రిఅందించాలన్నారు. ఈమేరకు నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల గురించి మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. గన్ని బ్యాగుల రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి సంకల్పించారని, ప్రస్తుతం గోదాములు లేని మండలాలను గుర్తించి అక్కడ మహిళాసంఘాలతో నిర్మించేందుకు అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ లకు సూచించారు.స్వయం సహాయక సంఘాల మహిళలచే రైస్ మిల్లుల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. పౌర సరఫరాలశాఖ సెర్ప్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం ఎగుమతి చేసే దిశగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు.దివ్యాంగులకు యూడిఐడి కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జిల్లాల కలెక్టర్లు ప్రత్యేకంగా సమీక్ష సమావేశాలు నిర్వహించి, దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. నూతన దరఖాస్తుల్లో వివరాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛను పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే,వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పింఛను మంజూరు చేయాలని కలెక్టర్లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ,పంచాయతీకార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశాలు నిర్వహించి, ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ప్రస్తుతం 2 లక్షల 55 వేల 262 లబ్ధిదారులు వలస వెళ్లినట్లు ఉందని, ఈ వివరాలను అధికారులు సమీక్ష చేసుకొని, పింఛను తీసుకోకపోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను నవీకరించాలన్నారు. ప్రతిప్రభుత్వపాఠశాలను స్వయం సహాయక సంఘాల మహిళలతో ట్యాగింగ్ చేసి ఏకరూప దుస్తుల కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలన్నారు. ఏకరూప దుస్తుల కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈపనులు పూర్తి కావాలన్నారు.మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములను గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిల్లో కూడా పెట్రోల్ బంకులఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలనిఅధికారులకు సూచించారు. మహిళలు చేపట్టే పెట్రోల్ బంక్లలో ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకుఆటస్థలం,క్యాంటీన్, చిన్నచిన్న హొటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలన్నారు. అందులో మహిళా శక్తి మాల్స్ ఏర్పాటుకు కూడా అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణపనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నవంబర్ నాటికి వీటిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామీణ ఉపాధి శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలన్నారు అనువైన స్థలం ఎంపిక చేసిన వెంటనే ఎన్ఐఆర్డి నుంచి రూ. 50 లక్షల గ్రాంట్ వస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద దుకాణాల ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందనీ ఆన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్లలో ప్రజలకు అవసరమైన సామగ్రి అందు బాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ10 లక్షల ప్రమాద బీమా, రూ.2 లక్షల సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యులు సరైన ధ్రువపత్రాలను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు ఈసహాయం అందేలా చూడాలన్నారు.ఈవీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతోసమీక్షనిర్వహించి, దిశానిర్దేశం చేశారు.జిల్లాలో ఎంత మంది మహిళా సంఘాల సభ్యులు మరణించారనీ వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ బీమా అమలు అవుతుందనీ? వంటి వివరాలను పరిశీలించి, సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని, పెట్రోల్ బంక్ల నిర్వహణకు అవసరమైన స్థలాన్ని గుర్తించాలని ఆదేశించారు.ఈవీడియో సమావేశంలో డిఆర్డిఓ వసంత, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హాతీరాం, ఎల్డిఎం శ్రీధర్, డీఈఓ రమేష్,ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరీమణులకు చీరల పంపిణీ



**కాటారం,మార్చి 26 నవభూమి ప్రతినిధి:**రంజాన్ మాసం సందర్భంగా మహాదేవపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పేద ముస్లిం సోదరీ మణులకు మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ - శ్రీనివాస్ దంపతులు చీరలు పంపిణీ చేశారు. మహాదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేసిన గుడాల శ్రీనివాస్ తండ్రి గారైన కీర్తిశేషులు గుడాలరమణయ్య జ్ఞాపకార్థం చీరలు పంపిణీ చేసినట్లు మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ లు తెలిపారు.ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్,తల్లి గుడాల కనకలక్ష్మీ,మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ప్రధాన ఉపాధ్యాయునికి చిరు సత్కారం



**కాటారం,మార్చి 27 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల అంకుషాపూర్ లో బుధవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాలిగపు బిక్షపతి పదవీ విరమణ అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా పిఆర్టియు టీఎస్ కాటారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి అనపర్తి తిరుపతి హాజరై మాట్లాడుతూ...ఉపాధ్యాయుడిగా బిక్షపతి సార్ చేసినటువంటి సేవలు మరువలేనివని,ఆయన వ్యక్తిత్వం,తను పాటించే పద్ధతులు క్రమశిక్షణ నేటి యువ ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయం అని కొనియాడారు.అనంతరం పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసి,శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖఅధ్యక్షులు అంగోతు రవీందర్,ప్రధాన కార్యదర్శి అనపర్తి తిరుపతి,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.

## యామన్నపల్లి సామాజిక సేవ యూత్ ఆధ్వర్యంలో 10వేల ఆర్థిక సహాయం

**మహాముత్తారం నవభూమి  నవభూమి:** మహాముత్తారం మండలంలోని యామన్నపల్లి గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన జాడి లక్ష్మణ్ ఈనెల 20వ తారీఖున ప్రమాదవశాత్తు లారీ యాక్సిడెంట్లో కాలు విరిగిపోవడం జరిగింది. సమాచారం తెలుసుకున్న యామన్నపల్లి సామాజిక సేవ యూత్ అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకొని హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించారు. ఆ కుటుంబానికి ధైర్యాన్ని కలిగిస్తూ 10000 రూ"ల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. పెద్ద మనసుతో స్పందించి పదివేల ఆర్థిక సహాయం అందజేసిన యువకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవ యూత్ అధ్యక్షులు రత్నం లక్ష్మణస్వామి, ఉపాధ్యక్షులు రాజారాం, రత్నం సురేష్, తరుణ్, రఘు, తిరుపతి, లక్ష్మీరాజు, రవి కృష్ణ, మంజునాథ్ పాల్గొన్నారు.



### రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే

# ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

- రైతుల పంటలకు సాగునీరు అందించడానికి కృషి చేస్తున్నాం
- ఉత్తమ్ కుమార్ రెడ్డిలు
- దేవాదుల ఫేజ్3పనులనుపూర్తిచేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాష్ట్ర మంత్రులు పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి









**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 27** ఈరబీ సీజన్ లోనే రైతులకు సాగు నీరు అందించాలనే ఉదేశ్యంతో ఎన్ని అడ్డంకులు ఎదురైనా దేవాదుల3వదశ పనుల పూర్తితో రైతుల పంటలకు సాగునీరుఅందించేందుకు మోటార్లను ఆన్ చేసినట్లు రాష్ట్ర మంత్రులు పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డిలు,తెలిపారు.ఈసందర్భంగాగురువారం దేవన్నపేట శివారులోని జె. చొక్కా రావు దేవాదుల ఎత్తిపోతలపథకం ఫేజ్3, ప్యాకేజ్ 3 భాగంగా నూతనంగానిర్మించినదేవన్నపేట పంప్ హౌస్ మోటార్లను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డితో కలిసి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,పాలకుర్తి, ఎమ్మెల్యే మామిడాల. యశస్విని రెడ్డి,వర్ధన్నపేటఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు స్విచ్ ఆన్ చేసిప్రారంభించారు .ఈసంద ర్భంగా పంప్ హౌస్లోని మోటార్లను రాష్ట్ర మంత్రులు,ఉన్నతాధికారులుపరిశీలించారు. దేవాదుల పంప్ హౌస్కు సంబంధించిన ఫేజ్ 1, 2, 3లకు సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత శాఖల ఉన్నత అధికారులతో సమీక్షించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ ను సందర్శించి నీటి విడుదలను పరిశీలించి గోదావరి జలాలకుప్రత్యేకపూజలుచేశారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ఫేజ్ 1,2,3లను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.పంపు హౌస్లోని ఒక్క పంపును ఆన్ చేయడం ద్వారా సుమారు 600నుండి 650క్యూసెక్కులనీరువిడుదలఅవుతుందని తెలిపారు.దింతో స్టేషన్ఘనపూర్, పాలకుర్తి, జనగామ,కొంత భాగం వర్ధన్నపేట నియోజక వర్గాలలోని పంటలకు సాగునీరు అందించ వచ్చన్నారు.దేవాదుల ప్రాజెక్టు గతపదేళ్లుగా ఎందుకు పూర్తికాలేదనే విషయం అందరికీ తెలుసునని అన్నారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని సమస్యశ్యామలం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి,కార్యదీక్ష ఎలాఉంటుందో స్పష్టంగా చూస్తున్నారన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వ హయంలోనే ఫేస్ త్రీ ని ప్రారంభించు కున్నామని మళ్లీ ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలోనే పేజ్3పూర్తి చేయబోతున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులపైనే మొత్తం నిధులు పెట్టారని, కొద్దిపాటి నిధులతో పూర్తి చేయవచ్చున్న ఆలోచన లేని కారణంగా దేవాదుల ప్రాజెక్ట్ ఆలస్య మైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదుల ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికిగురైందన్నారు. ఎట్టి పరిస్థితులోనూ దేవాదుల ఫేజ్ 3 పంప్ హౌస్ ద్వారా నీరును అందించినట్లయితే 70వేల ఆయకట్టు పంటలను సురక్షితం చేయవచ్చని యుద్ధ ప్రాతిపదికన పంప్ హౌస్మోటార్లనుప్రారంభిస్తున్నట్లుచెప్పారు.స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చివరి ఆయకట్టు వరకు పంటలను కాపాడాలని ఆలోచనతో దేవాదులపంప్ హౌస్మోటార్లప్రారంభోత్సవం చేశారని, ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు కృతజ్ఞతలు తెలిపారు.ఈసమావేశంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జి డబుల్ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, దేవాదుల, నీటి పారుదల శాఖ ఉన్నంతాధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలనంటే అక్రమ అరెస్టులేనా..

**వెల్దండ నవభూమి** ఇందిరమ్మ పాలన అంటే అక్రమ అరెస్టులేనా? అని బీఆర్ఎస్ నాయకులు పోలె అశోక్, మాజీ ఎంపీటీసీ, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో వెల్దండ పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నిర్బంధ పాలన కొనసాగిస్తున్నాడని, హామీల అమలుపై ప్రశ్నించే గొంతుకులను అణచివేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోయిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో మా నాయకులు నిలదీస్తుంటే వారికి సమాధానం చెప్పలేక ఇలా అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్రమ అరెస్టులతో బీఆర్ఎస్ పార్టీని దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయలేదని, రైతుబంధు ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు పూర్తి చేయలేదని, కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తానని ఎన్నికల్లో చెప్పిన ఇప్పటివరకు ఏ ఒక్క ఆడబిడ్డకు తులం బంగారం ఇవ్వలేదన్నారు.చదువుకున్న ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తానని మభ్యపెట్టి ఎన్నికలప్పుడు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చపోగా.. హామీలన్నీ నెరవేరుస్తున్నామని ఇప్పటికీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే చెల్లిందన్నారు. అరెస్ట్ అయిన వారిలో సీనియర్ నాయకులు కొమ్ము నాగయ్య, సిరసనగండ్ల శేఖర్, అంజయ్య, సాయిలు, వెంకటయ్య, రవి, జగన్, కార్యకర్తలను అరెస్టు చేశారు.



# కార్పొరేట్ సెలూన్ షాప్‌నకు వ్యతిరేకంగా నిరసన



**మహాముత్తారం మార్చి27 నవభూమి:** భూపాలపల్లి పట్టణంలో కార్పొరేట్ సెలూన్ షాప్ ఏర్పాటుపై నిరసనగా మహాముత్తారం మండలంలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సెలూన్ షాపులు బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సెలూన్ షాప్ ల వలన తమ కులవృత్తి దెబ్బ తినే అవకాశం ఉందని అలాంటి వాటికి జిల్లాలో ఎక్కడ కూడా ప్రభుత్వం అనుమతులు ఇవ్వకూడదని నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు చేరాల రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు విజ్జగిరి రమేష్, సభ్యులు చిట్యాల సదవళి, విజ్జగిరి మహేష్, అడ్డూరి దేవరాజం, చిట్యాల అంజి తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు హేమాచల క్షేత్రం హుండీల లెక్కింపు పూర్తి!

**ఎనిమిది హుండీల ద్వారా సమకూరిన రూ.6,67,933**



**మంగపేట,మార్చి 27 (నవభూమి):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని అతి ప్రాచీన,పురాతన,చారిత్రక నేపథ్యం కలిగిన మల్లూరు హేమాచల శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం కు చెందిన హుండీల లెక్కింపు మణుగూరు, కొత్తగూడెం సేవా బృందం వారిచే గురువారం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ పరకాల శాఖ పరిశీలకులు ఎన్. కవితఆలయ కార్యనిర్వహణాధికారి శ్రవణపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఎనిమిది హుండీల లెక్కింపు ద్వారా మొత్తం రూ,6.67,933 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈ.ఓ సత్యనారాయణ తెలిపారు. దేవస్థానం ఆలయ ప్రాంగణంలో అధికారులు, అర్చకులు,సిబ్బంది, మణుగూరు సేవ సమితి, బృందం,పాత్రికేయుల సమక్షంలో గర్భగుడి వద్ద ఉన్న మూడు,పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న ఒక హుండీ, దైత అమ్మ వారి వద్ద ఉన్న ఒక హుండీ,వేణుగోపాలస్వామివద్ద ఉన్న ఒక హుండీ,చింతామణి వద్ద ఉన్న ఒకటి, రమ సత్యనారాయణ స్వామి వద్ద ఒకటి మొత్తం ఐదు చోట్ల ఉన్న ఎనిమిది హుండీల లెక్కింపు పూర్తిస్థాయిలో జరుపగా,ఈ ఆదాయం వచ్చినట్లు ఆయన వెల్లడించారు.కాగా జనవరి 04 వతేదీ 2025 నుంచి మార్చి 26 వతేదీ 2025 వరకు 82రోజుల తర్వాత సదరు హుండీల లెక్కింపు జరిపినట్లు ఈ.ఓ.పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి భరోసాగా శ్రీ లక్ష్మీనరసింహ దత్తసేన సేవా ట్రస్ట్



**మంగపేట, మార్చి 27(నవభూమి):**మంగపేట మండలం తిమ్మంపేట గ్రామస్తులైన దుర్గం సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడు నూతుల ఈశ్వర్ చంద్ శర్మ ఆదేశాల మేరకు ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతులకంటి ఈశ్వర్ చంద్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం ఐదు లీటర్ల ఆయిల్ గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ముఖ్య సలహాదారులు జై భీమ్ రామ్మోహన్, ట్రస్ట్ సభ్యులు నన్నే బోయిన సాంబయ్య,మద్దుల తులసి,మద్దుల రాకేష్ ,బోడ.ప్రవీణ్ , గ్రామస్తులు పూసల నరసింహారావు జాడి రాంబాబు జిమిడ నాగేశ్వరరావు దిగొండ బాబు కావిరి నారాయణ దుర్గం నరసింహారావు పాల్గొన్నారు.

# ఆస్తి పన్నుకు వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్ ) పథకం



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 27** తెలంగాణ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని పట్టణ, స్థానికసంస్థలకు (యుఎల్బి) ఆస్తి పన్నుపై 90శాతం బకాయి వడ్డీని మాఫీ చేసే వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) పథకాన్ని విస్తరించిన ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవలిసిందిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ఆస్తి పన్ను ( ప్రాపర్టీ టాక్స్)పై వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేసుకునే అవకాశం మార్చి31వరకు మాత్రమే ఉందని వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద ఆస్తి పన్ను చెల్లించే వారికి పన్ను వడ్డీ బకాయిలపై ప్రభుత్వం90శాతం రాయితీవస్తుందన్నారు.ఈఅవకాశాన్ని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇప్పటికే ఆస్తి పన్నును వడ్డీ బకాయిలతో చెల్లించినవారికి,వచ్చే ఆర్థిక సంవత్సరానికి సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు.అలాగే ఎల్ఆర్ఎస్ కి సంబంధించిన గ్రామ పంచాయతీ పరిధిలో 35,615 దరఖాస్తులు రాగా అందులో 3713 మంది రుసుము చెల్లించారన్నారు.అలాగే.జనగామ,మున్సిపాలిటీ పరిధిలో 22553 దరఖాస్తులురాగా 1013 మంది ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించారన్నారు. జనగామ పరిధిలోని కూడాకి సంబంధించిన 3241 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు341మంది ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించారన్నారు. ఇప్పటివరకు దాదాపు 640 మందికి ప్రొసీడింగ్లను జారీ చేశామని, మిగతావారికి కూడా త్వరగా ప్రొసీడింగ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు ఎల్ ఆర్ ఎస్ రుసుముపైన 25 శాతం ఉన్న రాయితీ కూడా మరో 4 రోజుల్లో ముగియ నుందని,ఈఅవకాశాన్ని కూడా దరఖాస్తు దారులు సదినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు

# మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన పుస్కూరి

**మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు**




**పాలకుర్తి నవభూమి మార్చి 27** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు తమ గ్రామ పంచాయితీల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని చలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన పలు గ్రామాల తాజ మాజీ సర్పంచ్లు జర్పుల బాలునాయక్, నకిర్త యాకయ్య, కరుణాకర్, ధారావత్ బాలు నాయక్లను ముందస్తుగా పాలకుర్తి పోలీసులు అరెస్టు చేయగా,మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు స్థానిక పోలీస్ స్టేషన్లో వారిని పరామర్శించి,అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ..అధికారంలోకి వచ్చి 15 నెలలైనా ?1,58,000 కోట్ల అప్పుచేసి గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లకు పైసా కూడా ఇవ్వని సీఎం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు.

# పాలకుర్తి నియోజకవర్గాన్ని టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలి ఎమ్మెల్యే

**పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**



**హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గాన్ని టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి గురువారం అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి మాట్లాడుతూ..పాలకుర్తిలోని సోమేశ్వరాలయంలో మహాశివరాత్రి, కార్తీక మాసాలు అత్యంత వైభవంగా జరుగుతాయని, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తారని, ఆలయాభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలుపరచడంలో విఫలం

**మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీపతి సురేష్**



**మహాముత్తారం మార్చి27:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచడంలో విఫలమైందని మహాముత్తారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీపతి సురేష్ అన్నారు. రైతులు అమ్ముకున్న వడ్లకు బోనస్ 500 రూ కొంతమందికి అకౌంట్లో పడి మరికొంత మంది రైతులకు డబ్బులు అకౌంట్లో పడలేదని అన్నారు. అదేవిధంగా రైతు భరోసా 4 ఎకరాల వరకు వచ్చాయని అవి కూడా కొంతమంది రైతులకే వచ్చాయని ఇంకా అనేక మంది రైతులకు డబ్బులు పడక ఆవేదన చెందుతున్నారన్నారు. పేదవాళ్ల ఆడపిల్ల పెళ్లికి కళ్యాణలక్ష్మీ తో పాటు తులం బంగారం ఇస్తామని కళ్యాణలక్ష్మి ఇస్తూ తులం బంగారం ఇవ్వకుండా మోసం చేశారన్నారు. మహాలక్ష్మి పథకం పేరుతో రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు అమలుపరచాలని లేని ఎడల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ఉద్యమం చేస్తామని తెలియజేశారు.

# కోరంలేక చుంచుపల్లి పీసా గ్రామ సభ వాయిదా

**మంగపేట, మార్చి 27(నవ భూమి ):**ఇసుక క్వారీ నిర్వాహణ కొరకు గురువారం చుంచుపల్లిలో నిర్వహించిన పీసా గ్రామ సభ వాయిదా వేసినట్లు ఎంపీడీవో భద్రు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు పంచాయతీ కార్యాలయంలో ఎంపీవో మమత అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో భద్రు, పీసా జిల్లా కో ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, ఆర్ఐ శ్రీనివాస్, ప్రొబెషనరీ ఎస్సైలు శ్రీకాంత్, మహేష్ లు హాజరయ్యారు. 2 గంటల వరకు కూడా గ్రామంలో ఉన్న 621 మంది గిరిజన ఓటర్లలో పీసా గ్రామసభకు కేవలం 63 మంది హాజరైనట్లు పంచాయతీ కార్యదర్శి మోడెం రాజేష్ సంతకాల సేకరణ చేయడంతో కోరం లేక గ్రామసభను ఈ నెల 29కి వాయిదా వేస్తున్నట్లు ఎంపీవో భద్రు ప్రకటించారు.సభ ప్రారంభానికి ముందు గ్రామానికి చెందిన చెంచలక్ష్మీ, శ్రీలక్ష్మీనరసింహస్వామి ఇసుక క్వారీ సొసైటీలకు 2022 నుంచి 26 వరకు ఇసుక క్వారీ నిర్వాహణకు చెందిన సుమారు కోటి 60 లక్షల రూపాయల బకాయిలు గ్రామస్తులకు ఇచ్చేవరకు గ్రామ సభ నిర్వహించడం లేదని గ్రామస్తులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. బకాయిలను గ్రామంలోని 621 మంది ఆదివాసీ గిరిజనులకు పంచే వరకు గ్రామంలో ఎలాంటి గ్రామసభలు పెట్టినా అంగీకరించేది లేదంటూ గిరిజనులు హెచ్చరించారు.



## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ముఖ్య సమావేశం

### భూపాలపల్లి జిల్లా వివరాలను క్లుప్తంగా వివరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి



**కాటారం,మార్చి 27 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన గురువారం రోజున డిల్లీలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ముఖ్య సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అన్ని జిల్లాల అధ్యక్షులను జిల్లాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి,క్వాలిటీ విషయాల గురించి జిల్లాల వారిగా అధ్యక్షులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి భూపాలపల్లి జిల్లాకు సంబంధించిన విషయాలను కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కు క్లుప్తంగా వివరించారు.

## చిదురాల రాజశేఖర్ దంపతుల కుమారుని పుట్టినరోజు వేడుకలో మండల కాంగ్రెస్ నాయకులు

### మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్



**పాలకుర్తి నవభూమి మార్చి 27** జనగామ జిల్లా పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు చిదురాల పావని రాజశేఖర్ దంపతుల కుమారుని మొదటి పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్,మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంకొండ సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి

### బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి నవభూమి మార్చి 27** జనగామ పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామానికి చెందిన బెల్లంకొండ సోమయ్య ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి,ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల గ్రామస్థాయి, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆరోగ్యమే మహాభాగ్యం



**దంతాలపల్లి మార్చి 27 నవభూమి ప్రతినిధి:** దంతాలపల్లి మండలం పరిధిలోని దాట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐ సి జి వారి ఆధ్వర్యంలో ఐ సి టీ సహకారంతో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా జిల్లా కో ఆర్డినేటర్ పి ప్రభాకర్, సిబ్బంది ఆరోగ్యవంతంగా ఉండేందుకు తీసుకోవాల్సిన ఆహారం, పిల్లల వయసుకు తగ్గ ఎత్తు, బరువు పరీక్షించి వివరాలను నమోదు చేసారు. అనంతరం కో ఆర్డినేటర్ మాట్లాడుతూ కౌమార దశలోకి వచ్చిన పిల్లలందరూ ఎలాంటి ఆహారం తీసుకోవాలి, అయోడిన్ లోపం ఎలా నివారించాలి, సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండే ఆహార పదార్థాలు ఏవి, వాటి ప్రాముఖ్యత వివరించారు. అనంతరం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు విజయ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు ఎదిగే వయసు అయిన కౌమర అత్యంత కీలకమైన దశ. ఈ దశలో కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, విటమిన్లు, సూక్ష్మ పోషకాలు ఎంతైనా అవరమని, అయోడిన్ అధికంగా ఉండేటువంటి సముద్ర ఆహారాలు, చేప గుడ్డు, పాలు, మాంసం, పాలఉత్పత్తులు, అయోడైడ్స్ ఉప్పు, ఐరన్ అధికంగా ఉండే ఆహారాలు పాలకూర, మాంసం, చేప, ఉసిరి, జామ, నిమ్మ, నారింజ వంటి విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలు, కాల్సియం అధికంగా ఉండే పాలు, పెరుగు, రాగులు రోజువారీ ఆహారంలో ఉండాలని అన్నారు. పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యం మహాభాగ్యంగా వర్ధిల్లుతుందని



వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయికుమార్, రోషిణి, యాక స్వామి, మాధవి, రిచిత పి ఎస్ ఉపాధ్యాయులు సురేష్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ టై ,బెల్ట్ ,షూ పంపిణీ చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి మార్చి 27 (నవ భూమి):** రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలో స్థానిక జెడ్పిహెచ్ఎస్ మరియు ఎంపీఎస్ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ఎస్ ఆర్ ఆర్ మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టై, బెల్ట్, షూస్, మరియు షూల్ యూనిఫామ్స్ లను పంపిణి చేసిన.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ లిగజావెల్లి అనంత ప్రసాద్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, బద్దం వేణు గోపాల్ రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపిటీసీ ఐత రామ్ చందర్, మాజీ సర్పంచ్ వశపాక కుమారస్వామి, పార్టీ ముఖ్య నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, చందు రామ్, ఎల్లస్వామి, చందు సతీష్, ఎండీ యూసఫ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.






## ఇఫ్తార్ విందు ఏర్పాట్లను పరిశీలించిన ఎంఆర్ఓ

### పాలకుర్తి ఎంఆర్ఓ పొట్టబత్తుల శ్రీనివాస్



**పాలకుర్తి నవభూమి మార్చి 27** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో భాషారత్ గార్డెన్‌లో శుక్రవారం జరగబోయే నియోజకవర్గ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని పాలకుర్తి ఎంఆర్ఓ పొట్టబత్తుల శ్రీనివాస్ గురువారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ,మండల కాంగ్రేస్ అధ్యక్షులు గిరాగని కుమారస్వామి, మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి వేడుకలు వాడ వాడలలో నిర్వహించాలి - అయిత యాకయ్య

**రాయపర్తి మార్చి 27 (నవభూమి ):**రాయపర్తి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా మండల కేంద్రంతో పాటు గ్రామాలలో వాడవాడలో నిర్వహించాలని ప్రజాసంఘ నాయకులు అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ గౌరవ అధ్యక్షులు దళిత రత్న అయిత యాకయ్య, రాష్ట్ర నాయకులు కందికట్ల రాజయ్య గబ్బెట బాబు మాజీ ఎంపిటిసి రామచందర్ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గబ్బెట బాబు దళిత రత్న అయిత మల్లేష్, దళిత నాయకులు ఉబ్బానీ సింహాద్రి,గారే కర్ణకర్, ఐత రవి, ఐత కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దళిత రత్న అయితయాకయ్యా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వాడవాడనా మతాలకు కులాలకు అతీతంగా ఏప్రిల్ నెల మహనీయుల జయంతి వేడుకలను నిర్వహించుకొని వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కొనియాడారు.

